కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రం

- రాష్ట్రాలపై బెదిరింపు ధోరణి సరికాదు
- పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేయాలి: ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నదని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ విమర్శించారు. జాతీయ పెన్షన్ పథకంలో వ్యక్తిగత చందా దారులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తిరిగి తీసుకునేందుకు చట్టం అనుమతించడం లేదంటూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో ఉన్న ఆ సంఘం కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇవ్వబోమంటూ రాష్ట్రాలపై బెదిరింపు ధోరణి సరైంది కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సొమ్ముపై కేంద్రం పెత్తనమేంటని ప్రశ్నించారు. అంతిమ యాజమాన్య హక్కు ఉద్యోగిదే అని అన్నారు. పీఎఫ్ఆర్డీఏ చట్టం ప్రకారం జాతీయ పెన్షన్ పథకంలో చేరడమనేది రాష్ట్రాలకు ఒక ఆప్షన్ మాత్రమేనని చెప్పారు. దాన్ని వద్దనుకున్నప్పుడు తిరిగి వెనక్కి వెళ్లొచ్చంటూ ఉందనీ, ఎలా వెళ్లాలో మాత్రం చట్టంలో చెప్పలేదని వివరించారు. అంతమాత్రాన రాష్ట్రాలు వెనక్కి వెళ్లే అవకాశం లేదంటూ ఆర్థిక మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందని విమర్శించారు. ఇది పూర్తిగా గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే ఎన్నికల్లో భాగంగానే ఆమె ఆడుతున్న వింత నాటకమని అన్నారు. ఇప్పటికే రాజస్థాన్ సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించిందని గుర్తు చేశారు. పెన్షన్ ఫండ్ ఇవ్వాలంటూ పీఎఫ్ ఆర్డీఏకు లేఖ రాసిందని వివరించారు. ఇప్పటివరకు రాతపూర్వకంగా ఎన్పీఎస్‌లో వ్యక్తులు దాచుకున్న డబ్బులు వెనక్కి రావంటూ కేంద్ర ప్రభుత్వం చెప్పగలుగుతుందా?అని ప్రశ్నించారు. పీఎఫ్ఆర్డీఏ చట్టంలో పదేండ్లలో ఈ పెన్షన్ పథకం ఉద్యోగుల ఆర్థిక, సామాజిక భద్రతలో సఫలీకృతం కాకపోతే ఆ చట్టాన్ని రద్దు చేసుకోవచ్చన్న అంశం కూడా ఉందని గుర్తు చేశారు. ఇంతటి గ్యారంటీ లేని పెన్షన్ పథకాన్ని చట్టాన్ని 18 ఏండ్లయినా ఇంకా కొనసాగించ డమంటే ఉద్యోగులను మోసం చేస్తున్నట్లేనని విమర్శించారు. సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాల్సిన ఈ చట్టం కేవలం కార్పొరేట్లకు కొమ్ము కాసే విధంగా ఉందని అన్నారు. అందుకే పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేశాయనీ, పాత పెన్షన్ పథకాన్ని ఉద్యోగులకు వర్తింపచేశాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ ఎన్పీఎస్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలనీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.20 వేల కోట్లను వెనక్కి తేవాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు, నాయకులు కోటకొండ పవన్, సత్యనారాయణ, సమీనా కాటూన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్స్ కంపెనీలపై ఈడీ సోదాల్లో

- రూ.1.08కోట్ల నగదు స్వాధీనం
- పదేండ్లలో కోట్లలో అక్రమ ఎగుమతులకు పాల్పడ్డారని అధికారులు ఆధారాల సేకరణ
- చైనా నుంచి గ్రానైట్ కంపెనీల సిబ్బంది ఖాతాల్లోకి డబ్బు జమ

నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

గత రెండు రోజులుగా రాష్ట్రంలోని కొన్ని గ్రానేట్ కంపెనీలపై దాడులు నిర్వహించిన ఈడీ అధికారులు రూ. 1.08 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక గత పదేండ్లలో సదరు కంపెనీలు ప్రభుత్వానికి భారీ మొత్తంలో రాయల్టీలను ఎగ్గొడుతూ కోట్లాది రూపాయల విలువైన గ్రైనెట్ రా మెటేరియల్స్‌ను చైనా హాంకాంగ్‌లకు ఎగుమతి చేసినట్టుగా కూడా ఈడీ అధికారుల సోదాల్లో వెల్లడైంది. ఈ మేరకు గత రెండు రోజులుగా హైదరాబాద్ , కరీంనగర్‌లలో శ్వేత్వా గ్రానెట్స్ శ్వేతా ఏజెన్సీ, గిరిరాజ్ షిప్పింగ్ ఏజెన్సీస్, అరవింద్ గ్రైనెట్స్, పీఎస్ఆర్ గ్రానెట్స్ ఏజెన్సీ లలో ముమ్మరంగా సోదాలను నిర్వహించినట్టు ఈడీ అధికారులు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను పక్కన బెట్టి అంతకు మించి గ్రైనెట్స్ ఎగుమతులకు సదరు కంపెనీలు పాల్పడినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. గతంలో ఈ కంపెనీలపై రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ జరిపిన విచారణ ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు తదుపరి దర్యాప్తును చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ , హైదరాబాద్‌ల నుంచి చైనా, హాకాంగ్‌లకు సముద్ర మార్గం ద్వారా గ్రైనెట్‌లను ఎగుమతి చేసే వారని ఇందుకు అనేక అక్రమ మార్గాలను కూడా ఈ సంస్థలు అనుసరించాయని ఈడీ తెలిపింది. కరీంనగర్ నుంచి విశాఖ, మచిలీపట్నంలకు గ్రానైట్‌లను తీసుకెళ్లి అక్కడి నుంచి పడవలపై విదేశాలకు తరలించే వారని తేల్చింది. ముఖ్యంగా పనామా లింక్ కుంభకోణంలో నిందితుడైన హువన్‌యూ ద్వారానే వీరి అక్రమ ఎగుమతులు సాగేవని తెలిపింది. అతని ద్వారానే హవాలా ద్వారా కోట్ల రూపాయల డబ్బులు ఈ సంస్థలకు చేరేవని వివరించింది.

ముఖ్యంగా ఈ డబ్బులు తమ సంస్థలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లోకి చేరేలా కంపెనీల యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకునేవని తమ విచారణలో వెల్లడైనట్టు ఈడీ వివరించింది. దీని ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల రాయల్టీని ఈ కంపెనీలు ఎగవేసినట్టు బయటపడిందని తెలిపారు. సోదాల్లో పై కంపెనీల కార్యాలయాల నుంచి గత పది సంవ్సతరాలకు సంబంధించిన ఎగుమతి , దిగుమతులకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నామని వాటిని సునిశితంగా పరిశీలించి దర్యాప్తు సాగిస్తున్నామని ఈడీ వెల్లడించింది.

COSYN LIMITED

CIN:L72200TG1994PLC017415
Plot No.15, TP House, 3rd Floor, Jaihind Enclave, Madhapur, Hyderabad, TG - 500 081-India.
Ph. No : +91 733 066 6517 - 20 Fax: +91 (40) 4000 9888,
E-mail id: comsec@cosyn.in. web: www. cosyn.in

30 సెప్టెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30.09.2022	30.06.2022	30.09.2021	30.09.2022	30.09.2021	31.03.2022	30.09.2022	30.06.2022	30.09.2021	30.09.2022	30.09.2021	31.03.2022
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	521.39	303.05	543.30	824.44	841.87	1,620.92	521.39	303.05	543.30	824.44	841.87	1,620.92
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంకు ముందు)	22.57	14.07	(40.94)	36.64	(104.12)	16.03	21.23	12.83	(49.84)	34.06	(124.70)	(6.53)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	22.57	14.07	(40.94)	36.64	(104.12)	16.03	21.23	12.83	(49.84)	34.06	(124.70)	(6.53)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	15.87	9.42	(36.96)	25.29	(98.20)	6.79	14.53	8.18	(45.86)	22.71	(118.78)	(15.77)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	15.87	9.42	(36.96)	25.29	(98.20)	6.79	14.54	8.19	(45.60)	22.73	(118.16)	(15.13)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	బేసిక్ & డైల్యూటెడ్	0.21	0.13	(0.49)	0.34	(1.31)	0.09	0.19	0.11	(0.61)	0.30	(1.58)	(0.20)

గమనికలు:

1. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజితో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ పై పేర్కొన్నవి యొక్క సారాంశం. ఈ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.cosyn.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
సం/-
రవి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01144902

తేది: 11-11-2022
ప్రదేశం: హైదరాబాద్

11 జిల్లాల్లో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు

- పీఎంటీ, పీఈటీ పరీక్షలు

నవ తెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సాగుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ప్రాథమిక పరీక్షలో పాసైన అభ్యర్థులకు రాష్ట్రంలోని పదకొండు జిల్లాల్లో దేహధారుఢ్య పరీక్షలు నిర్వహించడానికి రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్ణయించింది. ప్రిలిమినరీ పరీక్షను పాసైన అభ్యర్థులు బోర్డు ఆదేశాల మేరకు రెండవ ఫైనల్ ఆన్‌లైన్ దరఖాస్తులను నమోదు చేసుకున్నారు. వీరికి ఇచ్చిన గడువు బుధవారం పదవ తేదీ తో ముగిసింది. కాగా మొత్తం 237862 మంది అభ్యర్థులు తమ ఫైనల్ దరఖాస్తులను బోర్డు తెలిపిన నిబంధనల మేరకు నమోదు చేశారని ఈ విభాగం చైర్మెన్ వీవీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. కాగా ఇందులో ఏదేని తప్పులు దొర్లిన చో వాటిని తిరిగి సరిదిద్దుకోవడానికి అవకాశాన్ని ఇస్తామని ఆయన తెలిపారు. కాగా ప్రిలిమినరీ టెస్ట్ పాసైన అభ్యర్థులకు పీఎంటీ, పీఈటీ పరీక్షలను హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, సంగారెడ్డి వికారాబాద్ రంగారెడ్డి మొదలైన పదకొండు జిల్లాల్లో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఈ పరీక్షలను 25 పని దినాల్లో ముగిస్తామని ఆయన తెలిపారు.

‘ ఆ కుటుంబాలను బహిష్కరించిన వారిపై

చర్యలు తీసుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి గ్రామంలో 80 గౌడ కుటుంబాలను బహిష్కరించిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.వి. రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీకి రూ.5 లక్షల 20వేలు ఇవ్వాలంటూ గీత కార్మికులను డిమాండ్ చేశారనీ, తాము అంత ఇవ్వలేమని చెప్పటంతో వారిని గ్రామం నుంచి బహిష్కరించరని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో వీడీసీల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయనీ, వారు చెప్పినట్టు వినకపోతే బహిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. వీడీసీల వ్యవస్థని రద్దు చేయాలంటూ గతంలో అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ వారిపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా వీడీసీ వ్యవస్థని పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేశారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా ముజీబ్ మరోసారి ఏకగ్రీవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరా బాద్ జిల్లా అధ్యక్షుడిగా సేవారత్న, సేవా భూషణ్ డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) అయిదోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం నాంపల్లి యూనియన్ కార్యాలయంలో జరి గింది. జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానంతో ముజీ బ్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మొత్తం 18మందితో నూతన కార్య వర్గం ఏర్పాటైంది. ఈ ఎన్నికకు సంబంధించిన ప్రొసీడింగ్‌ను సెంట్ర ల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ముజీబ్ ఐదుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికకావటం ఆయన పనితీరుకు నిదర్శనమని కొని యాడారు.

ఒక సామాన్యుడిగా తాను చేసిన వివిధ సాంఘిక కార్యక్రమా లకు సేవారత్న, సేవాభూషణ్ అవార్డుతో సత్కరించారని గుర్తుచేశారు.

ఉక్రెయిన్ విద్యార్థులు చేరడానికి సీట్లు వివరాలు ఇవ్వండి

- ఆయా వర్సిటీల్లో ఫీజుల వివరాలు కూడా ఇవ్వండి
- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ:

ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులు విదేశీ వర్సిటీల్లో చేరడానికి ఎక్కడెక్కడ ఎన్ని సీట్లు ఉన్నాయో వివరాలు ఇవ్వాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆయా వర్సిటీల్లో రుసుముల వివరాలు కూడా చెప్పాలని కోరింది. దేశీయ వర్సిటీల్లో చదువుకోవడానికి అనుమతి ఇవ్వాలంటూ ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపిస్తూ... ఆయా విద్యార్థులు చేరడానికి విదేశీ వర్సిటీల వివరాలు సెప్టెంబరు 15నే వెల్లడించామని తెలిపారు. నీట్ క్వాలిఫై అయినప్పటికీ దేశీయ వర్సిటీల్లో సీట్లు రాక వారంతా ఉక్రెయిన్ వెళ్లారని తెలిపారు. తెలంగాణ,ఏపీ విద్యార్థుల తరపుసీనియర్ న్యాయవాది సి. మోహన్ రావు, న్యాయవాది రమేశ్ అల్లంకిలు వాదనలు వినిపిస్తూ... నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం ఒక దేశం నుంచి ఇంకో దేశానికి విద్యార్థుల బదిలీ కుదరదనీ, అదేవిధంగా మొబిలిటీ అవకాశం కూడా లేదని తెలిపారు. 15 వర్సిటీల వివరాలు ఇచ్చినప్పటికీ మొబిలిటీ, ట్రాన్స్ఫర్‌లపై స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. ఉక్రెయిన్ వర్సిటీల్లోని ఫ్యాకల్టీ వచ్చి ఆయా వర్సిటీల్లోని విద్యార్థులకు వైద్య విద్య అందించడానికి తగిన వసతులు ఏర్పాటు చేస్తామని, అపోలో కళాశాల ముందుకొచ్చిందని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించాలని ధర్మాసనాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం.. ఏయే వర్సిటీల్లో ఖాళీలున్నాయి? ఎన్ని సీట్లు ఉన్నాయి? ఫీజుల వివరాలేంటి? అనే అంశాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ నవంబరు22కు వాయిదా వేసింది.

Krishna Institute of Medical Sciences Limited

Corporate Identity Number: L55101TG1973PLC040558
Registered office: 1-8-31/1, Minister Road, Secunderabad - 500003,Telangana, India
Website: www.kimshospitals.com, Email: cs@kimshospitals.com, Tel: 040 7122 5000

KIMS HOSPITALS™

EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30 SEPTEMBER 2022

(Rupees in Millions)

S.No.	Particulars	Standalone					Consolidated				
		Quarter Ended		Half Year Ended		Year ended	Quarter Ended		Half Year Ended		Year ended
		30-Sep-22	30-Sep-21	30-Sep-22	30-Sep-21	31-Mar-22	30-Sep-22	30-Sep-21	30-Sep-22	30-Sep-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited) Refer Note 3	(Unaudited)	(Unaudited)	(Audited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total Income	2,998.42	2,935.11	5,664.99	6,290.42	11,675.50	5,732.76	4,171.46	10,741.25	8,945.98	16,710.85
2	Net profit for the period (Before tax, exceptional items)	837.85	949.29	1,538.05	1,970.57	3,710.04	1,226.37	1,131.58	2,299.92	2,376.89	4,473.43
3	Net profit for the period before tax (after exceptional items)	837.85	949.29	1,538.05	1,970.57	3,710.04	1,374.66	1,131.58	2,448.21	2,376.89	4,568.53
4	Net profit for the period (after tax, exceptional items)	612.03	713.06	1,133.25	1,474.68	2,783.67	1,060.68	842.54	1,853.13	1,762.84	3,437.95
5	Total comprehensive income / (loss) for the period [Comprising profit/ (loss) for the period (after tax) and other comprehensive income / (loss) (after tax)]	4.11	(5.62)	4.60	(6.82)	1.97	1.70	(7.76)	4.44	(8.85)	1.20
6	Equity share capital (face value of Rs.10 Each)	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28
7	Reserves (excluding revaluation reserve)	14,113.04	11,670.08	14,113.04	11,670.08	12,975.19	14,861.98	11,456.72	14,861.98	11,456.72	13,072.81
8	Earnings per share (Face value of Rs.10 Each) (*not annualised)										
	(i) Basis (in Rs.)	7.65	8.91	14.16	19.63	35.04	12.14	10.34	20.88	22.87	41.88
	(ii) Diluted (in Rs.)	7.65	8.91	14.16	19.63	35.04	12.14	10.34	20.88	22.87	41.88

Note: 1. The above is an extract of the detailed Unaudited financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Financial Results for the quarter and half year ended 30 September 2022 are available on the Stock Exchange(s) website www.bseindia.com and www.nseindia.com and on the company's website www.kimshospitals.com

2. The Above results of the Company have been reviewed by the Audit committee and approved by the Board of Directors at their meeting held on 11 November 2022.

3. The financial statements have been prepared in accordance with the Indian Accounting Standards (Ind AS) as prescribed under Section 133 of the Companies Act, 2013 and read together with the Companies (Indian Accounting Standards - Ind AS) Rules issued thereafter and other accounting principles generally accepted in India. These financial results are presented in accordance with the requirements of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 as amended from time to time along with other relevant rules issued thereunder.

4. Previous period figures have been reclassified / regrouped wherever considered necessary to conform to the current period figures.

By Order of the Board
For Krishna Institute of Medical Sciences Limited
Dr. B. Bhaskara Rao
Chairman & Managing Director
DIN: 00008985

Place: Hyderabad
Date: 11 Nov 2022

LIKHITHA

Fueling The Future

LIKHITHA INFRASTRUCTURE LIMITED
Regd. Off: 8-3-323, 9th Floor, Vasavi's MPM Grand,
Ameerpet 'X' roads, Yellareddy Guda, Hyderabad TG 500073 INDIA
Website: www.likhitha.co.in, E-mail: cs@likhitha.in (CIN: U45200TG1998PLC029911)

30.09.2022తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30/09/2022	ముగిసిన త్రైమాసికం 30/06/2022	ముగిసిన త్రైమాసికం 30/09/2021	ముగిసిన అర్ధసంవత్సరానికి 30/09/2022	ముగిసిన అర్ధసంవత్సరానికి 30/09/2021	ముగిసిన సం॥నికి 31/03/2022	ముగిసిన త్రైమాసికం 30/09/2022	ముగిసిన త్రైమాసికం 30/06/2022	ముగిసిన త్రైమాసికం 30/09/2021	ముగిసిన అర్ధసంవత్సరానికి 30/09/2022	ముగిసిన అర్ధసంవత్సరానికి 30/09/2021	ముగిసిన సం॥నికి 31/03/2022
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	మొత్తం ఆదాయం	8,337.25	8,156.95	5,977.29	16,494.21	11,582.16	26,069.68	8,424.29	8,197.76	5,977.29	16,622.05	11,582.16	26,077.18
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంలకు ముందు)	1,907.86	1,808.41	1,381.41	3,749.41	2,733.13	6,047.40	1,976.51	1,853.62	1,381.41	3,830.13	2,733.13	6,148.09
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,907.86	1,808.41	1,381.41	3,749.41	2,733.13	6,047.40	1,976.51	1,853.62	1,381.41	3,830.13	2,733.13	6,148.09
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,440.49	1,391.43	1,038.48	2,831.92	2,053.67	4,546.57	1,460.39	1,356.52	1,038.48	2,816.91	2,053.67	4,612.07
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1,440.49	1,391.43	1,038.48	2,831.92	2,053.67	4,547.02	1,460.39	1,356.52	1,038.48	2,816.91	2,053.67	4,612.53
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50	1,972.50
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	17,236.42	-	-	-	-	-	17,288.82
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)												
	ఎ) బేసిక్	7.30	7.05	5.26	14.36	10.41	23.05	7.40	6.88	5.26	14.28	10.41	23.38
	బి) డైల్యూటెడ్	7.30	7.05	5.26	14.36	10.41	23.05	7.40	6.88	5.26	14.28	10.41	23.38

ఆడిట్ కమిటీచే సిఫారసు చేసినట్లుగా పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 10 నవంబర్, 2022న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బాంబే స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్, నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్ పై అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు & తరపున
For Likhitha Infrastructure Limited
సం/-
(జి. శ్రీనివాస రావు)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01710775

తేది: 10-11-2022
ప్రదేశం: హైదరాబాద్